GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

## మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య మృతికి నామ సంతాపం



**టీ మీడియా,నవంబర్ 24,ఖమ్మం:** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడిన అబ్బయ్య సేవలు మరువలేనివి అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధిలో తన ముద్ర వేశారని అలానే ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి ఆయన అహర్నిషలు కృషి చేశారన్నారు. 2009లో తాను ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచిన సమయంలో అబ్బయ్యకు ఇల్లందు నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున టికెట్ ఇప్పించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. అబ్బయ్య గారి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

సంపుటి : 7 | సంచిక : 82 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 25-11-2024 | పేజీలు : 3

# గ్యారెంటీ వార్...

## కాంగ్రెస్ టార్గెట్‌గా బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు



**టీ మీడియా, నవంబర్ 24,హైదరాబాద్ బ్యూరో:** కాంగ్రెస్ గ్యారంటీ హామీలపై విపక్షాల విమర్శలు పీక్స్‌కి వెళు తున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తరువాత గ్యారంటీల అమలే లక్ష్యంగా బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయ దాడి తీవ్రం చేయడం ఆసక్తికరంగా మారింది. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని మహా వికాస్ అఘాడీ కూటమి దారుణ ఓటమి మూటగట్టుకుంది. ఈ పరాజయం కారణంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విపక్షాలకు టార్గెట్‌గా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ హామీలను ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ ప్రస్తావిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ హామీల మోసాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను మహారాష్ట్ర ప్రజలు విశ్వసించలేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. దేశంలో కాంగ్రెస్‌కు మూడు రాష్ట్రాలే మిగిలాయని.. ఆ మూడు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ మోసపూరిత గ్యారంటీ హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారుగ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన సీఎం రేవంత్.. మహారాష్ట్రలోనూ అదే చేయాలని అనుకున్నారని మాజీమంత్రి హరీష్‌రావు ఆరోపించారు. అయితే మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణలో తమ ఘనత వల్లే రికార్డ్ స్థాయిలో వరి పండిందని కాంగ్రెస్ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు హరీష్‌రావు. ఇది నిజంగా కాంగ్రెస్ ఘనతే అయితే.. గతంలో ఇంతలా వరి ఎందుకు పండలేదని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో గ్యారంటీ పేరుతో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకత్వం.. కొన్ని రాష్ట్రాల్లో అధికారం దక్కించుకోగా.. మరికొన్ని రాష్ట్రాల్లో ఓటమి పాలైంది. అయితే మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా బీజేపీ గ్యారంటీలను ఎక్కువగా టార్గెట్ చేసింది. ఇక తెలంగాణలో గ్యారంటీ హామీలను పూర్తిస్థాయిలో ఎప్పుడు అమలు చేస్తారంటూ బీజేపీ, బీఆర్ఎస్ నిత్యం హస్తం పార్టీని విమర్శిస్తున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల కాంగ్రెస్ పార్టీ మరింతగా గ్యారంటీలపై విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోందని.. విపక్షాల మాటల దాడి దీనికి సంకేతమనే చర్చ జరుగుతోంది.

# రాజ్యం... మతం ఒక్కటి కాదు


## భారతదేశం కార్పొరేట్ల రాజ్యమైంది..

### ప్రొఫెసర్ నాగేశ్వర్, వి. కృష్ణయ్య



**టీ మీడియా, నవంబర్ 24,ఖమ్మం :** రాజ్యాంగ పరిరక్షణ ఎస్ఎఫ్ఐ బాధ్యతని, గాంధీజీ చెప్పినట్లు రాజ్యం.. మతం ఒక్కటి కాదని ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి, ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం బీజాలు వేయాలన్నారు. భారత రాజ్యాంగం మతానికి కాదు... మతోన్మాదానికే వ్యతిరేకమని తెలిపారు. సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ కల్పిస్తోందని తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ ఏచూరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఎఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎస్ఎఫ్ విజయవాడ మహాసభ ఓ నినాదం ఇచ్చింది... 'ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ ఈజ్ ఏ కంప్లీట్ స్టూడెంట్' అని నమ్మితే మనం ఎక్కడున్నా ఎస్ఎఫ్ఐ విలువలతో నడుచుకునే అవకాశం లభిస్తుందన్నారు. సమాజం పట్ల స్పందించటమనేది మనకు ఎస్ఎఫ్ఐ నేర్పిందన్నారు. మరో రెండు రోజుల్లో భారత రాజ్యాంగ స్వర్ణోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ ఆత్మీయ సమ్మేళనం ఓ చారిత్రకతను సంతరించుకుందన్నారు. ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఎ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమానికి బీజాలు వేయాలన్నారు.. 'రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం... రాజ్యాంగం పిలుస్తోంది' సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ ఇచ్చిందన్నారు. పోరాటం మతంపైన కాదు..మత ఉన్మాదం పైన అన్నారు. మత విద్వేషంపైనే జరిపే పోరాటంలో ఆఖరికి శ్రీ కృష్ణ పరమాత్మ కూడా కలిసి వస్తాడన్నారు. భగవత్గీత ఏడో అధ్యాయం 21వ శ్లోకంలో శ్రీ కృష్ణుడు 'ఎవరికి ఎవరియందు భక్తి విశ్వాసాలు కలిగి ఉన్నా... వారిలో వారియందు భక్తి విశ్వాసాలను నేనే కల్పిస్తాను.. అర్జున' అన్నారు. క్రీస్తును నమ్మేవాళ్లకు ఏసు పైన, అల్లాను విశ్వసించే వారికి అల్లాపైన విశ్వాసాన్ని కృష్ణుడే కల్పిస్తాడు... ఇక విద్వేషాలకు చోటెక్కడిదీ..? అని ప్రశ్నించారు. 'ఎవరు కరుణతో..దయతో.. నిర్మలమైన మనస్సుతో..' నన్ను సేవిస్తారో వారే నాకు అంత్యంత ప్రీతిపాత్రులని కృష్ణుడు స్పష్టంచేసినట్లుగా వివరించారు. అందుకే మత విశ్వాసాలు కలిగివున్న వారితో కాదు... మత విద్వేషాలు రెచ్చగొట్టే వారితో ఏ రకంగా ఎస్ఎఫ్ ఉద్యమంలో పోరాడామో ఇప్పుడు కూడా మత విద్వేషాల ఆలోచనలకు వ్యతిరేకంగా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అంకురార్పణ కావాలన్నారు.

### భారతదేశం కార్పొరేట్ల రాజ్యం:వి. కృష్ణయ్య



మోడీ అధికారంలోకి వచ్చాక భారతదేశం కార్పొరేట్ల రాజ్యంగా మారిందని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి వి.కృష్ణయ్య అన్నారు. . రాజ్యాంగమైనా ఉంటుందా..? అంటే ఉండకూడదూ అని బీజేపీ, ఆర్ఎస్ఎస్ నిర్ణయించుకున్నాయన్నారు. సీతారాంఏచూరి, జనవిజ్ఞాన వేదిక జీవ పరిణామం తదితర పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. దీనికి ముందు ఎస్ఎఫ్ఐ జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి మాటూరి రామచంద్రరావు సహా అసువులు బాసిన ఎస్ఎఫ్ఎ పూర్వ విద్యార్థులకు సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని ఎస్ఎఫ్ఎ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ఏజే రమేష్ ప్రవేశపెట్టారు. దీనికి ముందు ఎస్ఎఫ్ పతాకాన్ని సీనియర్ పూర్వ విద్యార్థి కొండపల్లి పావన్ ఆవిష్కరించగా... మరో విద్యార్థి ఉన్నం లక్ష్మీనారాయణ రాజ్యాంగ ప్రవేశిక పఠనం ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఎఫి పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ ఎం.సుబ్బారావు, ఎస్ఎఫ్ఎ ఆత్మీయ సమ్మేళనం కన్వీనర్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, విప్లవ్ కుమార్, అనురాధ, కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షవర్గంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగింది.

## ఐపీఎల్ వేలంలో భారీ ధర

### వెంకటేశ్ అయ్యర్‌కు 23.75 కోట్లు



**టీ మీడియా, నవంబర్ 24,ఢిల్లీ:** టీమ్ఇండియా పేస్ ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ ఐపీఎల్ వేలంలో భారీ ధర పలికాడు. అతడి కోసం కోల్‌కతా ఏకంగా రూ.23.75 కోట్లు వెచ్చించి తిరిగి దక్కించుకుంది. ఆర్సీబీ, కేకేఆర్ అయ్యర్ కోసం పోటీ పడ్డాయి.

### శ్రేయస్ రికార్డును బ్రేక్ చేసిన రిషభ్ పంత్

ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన ప్లేయర్‌గా శ్రేయస్ అయ్యర్ (రూ. 26.75 కోట్లు) కాసేపటి క్రితం రికార్డు సాధించారు. అయితే ఆ రికార్డును నిమిషాల్లోనే రిషభ్ పంత్ బ్రేక్ చేశారు. రూ.27 కోట్లకు రిషభ్‌ను లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ దక్కించుకుంది. దీంతో ఇప్పుడు ఐపీఎల్‌లో అత్యంత ఎక్కువ ధర పలికిన ప్లేయర్‌గా పంత్ నిలిచారు. శ్రేయస్‌ను పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు సొంతం చేసుకుంది.ఆర్‌టీఎమ్ కార్డును ప్రయోగించి పంజాబ్ రూ.18 కోట్లకు అర్ష్‌దీప్‌ను సొంతం చేసుకుంది.టీమ్ఇండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ను రూ.18 కోట్లకు పంజాబ్ సొంతం చేసుకుంది.ఇంగ్లాండ్ బ్యాటర్ జోస్ బట్లర్‌ను రూ.15.75 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకుంది.టీమ్ఇండియా పేసర్ మహ్మద్ సిరాజ్‌ని రూ.12.25 కోట్లకు గుజరాత్ దక్కించుకుంది.సౌతాఫ్రికా పేసర్ కగిసో రబాడను రూ.10.75 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకుంది.మహ్మద్ షమిని రూ.10 కోట్లకు సన్‌రైజర్స్ హైదరాబాద్ దక్కించుకుంది. డేవిడ్ మిల్లర్‌ను రూ.7.5 కోట్లకు లఖ్‌నవూ సొంతం చేసుకుంది.ఇంగ్లాండ్ బ్యాటర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను రూ.8.75 కోట్లకు బెంగళూరు సొంతం చేసుకుంది.ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్‌ను రూ.11.75 కోట్లకు ఢిల్లీ దక్కించుకుంది.భారత స్టార్ బ్యాటర్, వికెట్‌కీపర్ కేఎల్ రాహుల్‌ను రూ.14 కోట్లకు ఢిల్లీ దక్కించుకుంది.

## 26న జార్ఖండ్ సిఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం



**టీ మీడియా, నవంబర్ 24,రాంచీ :** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ మరోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. నవంబర్ 26న హేమంత్ ప్రమాణం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే హేమంత్ సోరెన్ నేతత్వంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ప్రమాణస్వీకార కార్యక్రమానికి పశ్చిమబెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, సమాజ్‌వాదిపార్టీ (ఎస్‌పి) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తదితరులు హాజరుకానున్నారు.ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ జార్ఖండ్‌లో ఇండియా వేదిక విజయ దుందుభి మోగించింది. శాసనసభలోని మొత్తం 81 స్థానాలలోనూ జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) నేతఅత్వంలోని ఇండియా కూటమికి 51 సీట్లు లభించాయి.బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ 27 స్థానాలకే పరిమితమైంది. ఇతరులు మూడు స్థానాల్లో గెలుపొందారు. ఇండియా వేదికలోని జెఎంఎం 31, కాంగ్రెస్ 16, ఆర్‌జెడి 4 స్థానాల్లో విజయం సాధించాయి. ఎన్‌డిఎలోని బిజెపి 24, ఎజెఎస్‌యు 1, లోక్ జనశక్తి (రామ్‌విలాస్) 1, జెడి (యు) 1 స్థానాల్లో గెలుపొందాయి. సిపిఐఎంఎల్ (ఎల్) 2, జార్ఖండ్ లోక్‌తాంత్రిక్ క్రాంతికారి మోర్చా 1 స్థానంలో గెలిచాయి.

## జైలుకి వెళ్తే జయం మనదే

### -సోరెన్ గెలుపుతో బిగ్ సౌండ్



**టీ మీడియా, నవంబర్ 24,ఢిల్లీ:**జైలుకి వెళ్తే జయం మనదేరా ! జైలు జీవితం తిరుగులేని విజయం.. జైలు సెంటిమెంట్ విక్టరీ జడ్జిమెంట్.. హేమంత్ సోరెన్ విజయంతో ఇప్పుడు ఎక్కడ చూసినా ఇవే కొటేషన్స్ వినిపిస్తున్నారు. గెలుపు కోసం ఎన్ని వ్యూహాలు రచించినా ఎన్ని హామీలు ప్రకటించినా చమటోడ్చి పాదయాత్ర చేసినా జైలు సెంటిమెంట్ ముందు అన్నీ జూజూబీనే అన్నట్లుంది పరిస్థితి. లేటెస్ట్‌గా జార్ఖండ్ డైనమైట్ హేమంత్ సోరెన్ గెలుపుతో ఆ జైలు సెంటిమెంట్ మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. జైలు జీవితం ఇచ్చిన గ్రాండ్ విక్టరీ ఇప్పుడు దేశవ్యాప్తంగా బిగ్ సౌండ్ చేస్తోంది.సోరెన్‌ది మామూలు విజయం కాదు జార్ఖండ్ లో 24 ఏళ్ల రికార్డును బద్దలుకొట్టిన మరుపురాని విజయం. సరికొత్త చరిత్రను లిఖించిన విజయం. వరుసగా రెండోసారి ఏ పార్టీ అక్కడ గెలవదన్న సెంటిమెంట్‌ను ఓటర్లు సింపుల్‌గా పక్కన పెట్టేశారు. జైలు జీవితం గడిపిన సోరెన్‌కే మళ్లీ పట్టం కట్టారు. జైలుకి వెళ్లిన నేతలకు మంచే జరుగుతుందని మరోసారి రుజువుచేశారు జార్ఖండ్ వాసులు.సోరెన్ కంటే ముందు జైలుకెళ్లి విజయాలు సాధించినవారు చాలామందే ఉన్నారు. చరిత్ర చూస్తే జైలుకెళ్తేనే విజయం అన్నట్లుగానూ ఉంది పరిస్థితి. అంతెందుకు ఆరు నెలల క్రితం సీఎం అయిన చంద్రబాబు కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదీ ఎన్నికలకు కొన్ని నెలల ముందే జైలుకి వెళ్లారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేస్తే దాదాపు రెండు నెలలుగా జైలు జీవితం గడిపిన చంద్రబాబు ఆ తర్వాత వచ్చిన ఎన్నికల్లో అద్దిరిపోయే విజయాన్నందుకున్నారు. పార్టీ చరిత్రలో ఎన్నడూ చూడని విజయాన్ని ఏపీ జనాలు చంద్రబాబుకు కట్టబెట్టారు.ఇక అంతకుముందు జగన్ కూడా జైలుకి వెళ్లొచ్చాకే సీఎం అయ్యారు. ఆస్తుల కేసులో దాదాపు 16 నెలలుపాటు జైలు జీవితం గడిపిన జగన్ దాన్నే ఆయుధంగా చేసుకుని జనాల్లోకి చురుగ్గా వెళ్లారు. ఇంకేముంది బంపర్ మెజార్టీతో వైసీపీ అధికారంలోకి వచ్చింది. పార్టీ ఎన్నడూ చూడని మరుపురాని విజయం దక్కింది.తెలంగాణ విషయానికొస్తే ఇప్పుడు సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి కూడా జైలుకెళ్లినవారే. ఓటుకి నోటు కేసులో అరెస్టై జైలు జీవితం గడిపిన రేవంత్ అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ టార్గెట్‌గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరి గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి సీఎం అయ్యారు రేవంత్ రెడ్డి. మొత్తంగా.. హిస్టరీ చూస్తే జైలు జీవితం నేతల మంచికే అన్నట్లుగా ఉంది.

## మరో సంకల్ప దీక్ష చేపట్టాలి : కేటీఆర్



**టీ మీడియా, నవంబర్ 24,హైదరాబాద్ బ్యూరో: :** కాంగ్రెస్ కంబంధ హస్తాల నుంచి తెలంగాణను విముక్తి చేయడానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరముందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ %ా%. 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమంపై కేసీఆర్ చెరిగిపోని సంతకం చేశారని అన్నారు. 2009 నవంబర్ 29న దీక్ష చేపట్టారని తెలిపారు. 'కేసీఆర్ సచ్చుడో%ా%తెలంగాణ వచ్చుడో' అన్న మాట దేశ రాజకీయాలని కదిలించిందని గుర్తు చేశారు. ఉద్యమంలో ఉన్న నిర్బంధాలు ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయని, కేసీఆర్ స్ఫూర్తితో మళ్ళీ కేంద్ర పార్టీల మెడలు వంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామ రక్ష అన్నారు. 33 జిల్లా కేంద్రాల్లో, పార్టీ కార్యాలయాల్లో నవంబరు 29న దీక్షా దివస్ ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులను ఇన్‌ఛార్జులుగా నియమిస్తున్నామని, నవంబర్ 26న సన్నాహక సమావేశాలు ఉంటాయని ప్రకటించారు. 29న నిమ్స్‌లో అన్నదానం చేస్తామన్నారు. డిసెంబర్ 9న మేడ్చల్‌లో ఘనంగా తెలంగాణ తల్లికి ప్రణమిల్లుతామని తెలిపారు. అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేసీఆర్ హాజరుకాబోరని, ఇవి తాము ఆయనకు కృతజ్ఞత చెప్పుకునే కార్యక్రమాలు అని కేటీఆర్ వెల్లడించారు.

## యాదగిరి గుట్టలో భక్తుల రద్దీ

**టీ మీడియా, నవంబర్ 24,యాదగిరిగుట్ట :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరి గుట్టలో భక్తులు కిటకిటలాడుతున్నారు. కార్తీక మాసం నాలుగో ఆదివారం కావడంతో ఉభయ రాష్ట్రాలతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో యాదగిరి గుట్టతోపాటు పట్టణం కూడా భక్తజనంతో కిక్కిరిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని ఈఓ భాస్కరరావు తెలిపారు.

### సత్యనారాయణ వ్రతాల మండపం కిటకిట

సత్యనారాయణ స్వామి నిర్వహించే మండపం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం ఆనవాయితీ. తెల్లవారు జామున దీపారాధన అనంతరం వ్రతాలు కూడా అధిక మంది భక్తులు చేశారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనానికి బారులుయాదగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి తెల్లవారు జాము నుంచి భక్తులు బారులు తీరారు. సర్వదర్శనానికి సుమారు మూడు గంటల సమయం పడుతుంది. కొండపైన గర్భాలయంలో పాంచనారసింహులతో పాటు శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.



# ఇళ్ళ స్థలాల ప్రక్రియను వేగవంతం చేస్తాం

• మంత్రులు పొంగులేటి, తుమ్మల హామి



**టీ మీడియా, నవంబర్ 24,ఖమ్మం:**
ఖమ్మం నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలను అందించే ప్రక్రియను వేగవంతం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,గ్రహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులు స్పష్టం చేశారు. స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటి నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం ఇద్దరు మంత్రులను కలిసింది.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడ్తూ అర్హులైనజర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలను అందించాలనే క్రతనిశ్చయంతో ఉందన్నారు. ఖమ్మం లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైనజర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలను అందించాలనే సానుకూల ద్రక్పథంతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. .నువెంటనే ఖమ్మం జిల్లాకలెక్టర్ కు ఫోన్ చేసి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేయాలని అదేశించారు.మరో మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించారు. సోసైటికి అదనంగా కేటాయించాల్సిన 8 ఎకరాల స్థలం సమస్యను కూడా వీలైనంత తొందరగా పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.మరోసారి యూనియన్ ,సోసైటి ముఖ్యులతో భేటి అవుతానని హామిఇచ్చారు ఈ సందర్బంగా ఇద్దరు మంత్రులు జర్నలిస్ట్ సోసైటి కొత్త పాలకవర్గాన్ని అభినందించారుఈ కార్యక్రమంలో స్థంభాద్రి హౌజింగ్ సోసైటీ అధ్యక్షులు కనకం సైదులు,కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు,ఉపాధ్యక్షులు మైసపాపారావు,డైరెక్టర్లు పివి సత్యనారాయణ,బత్తిని వాసు,అలస్యం అప్పారావు ,కో అప్షన్ మెంబర్ ప్రశాంత్ రెడ్డి,నల్లజాల వెంకట్రావు(ఆంధ్రజ్యోతి), లింగయ్య(ఈనాడు), పొన్నం శ్రీధర్(ది హిందూ),మామిడాల భూపాల్ రావు(ఎన్ టివి) ,మహేందర్(సాక్షిటివి),టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,,నామ పురుషోత్తం, కళ్యాణ్,మేడిరమేశ్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది : సిద్దిపేట ఏసిపి

**టీ మీడియా,నవంబర్ 24,సిద్దిపేట క్రైమ్:**
సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సేవ్ ఎర్త్ సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట ఏసిపి మధు పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మాట్లాడుతూ సేవ్ ఎర్త్ సేవ్ లైఫ్ అనే కార్యక్రమం ద్వారా పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా పర్యావరణ పరిరక్షణ గురించి మొక్కలు నాటడం మంచి కార్యక్రమమని పేర్కొన్నారు.సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజు,తదితర కార్యక్రమాలకు తప్పకుండా ఒక మొక్కను నాటాలని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు.రాబోవు భావితరాల గురించి చెట్లను నాటడం పర్యావరణ కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్,పోలీస్ స్టేషన్ సిబ్బంది.సేవ్ ఎర్త్ సేవ్ లైఫ్ ఫౌండర్ యాదగిరి, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహాల్లో విద్యార్ధుల అవస్థలు

• సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం :పీడీఎస్‌యూ

**టీ మీడియా, నవంబర్ 24,కారేపల్లి :**
ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సమస్యలతో సహవాసం చేస్తున్నారని పీడీఎస్‌యూ, పీవోడబ్ల్యూ ఖమ్మం జిల్లాకార్యదర్శులు జీ. మస్తాన్, వై.జానకి లు ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లిలోని ఎస్టీ బాలికల వసతి గృహాన్ని పీడీఎస్‌యు, పీవోడబ్ల్యూ బృందం ఆదివారం పరిశీలించింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావస్తున్న విద్యార్థులకు ఇవ్వాల్సిన ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మెస్ చార్జీలు పెంచినట్లు ప్రకటనలు ఇచ్చినా దాని అమలు జరగటం లేదన్నారు. చలికాలంలో హాస్టల్ విద్యార్థులకు అందిచాల్సిన దుప్పట్లు ఇవ్వక పోవటంతో చలికి అవస్థలు పడుతున్నారన్నారు. హాస్టల్స్‌లో గదులకు తలుపు, కిటికీలు లేని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజు దోపిడికి పాల్పడుతుండటమే సరైన సంరక్షణ లేక విద్యార్థులు ప్రాణాలన సైతం పోతున్న ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. విద్యారంగ సమస్యలపై పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాను, గాంధీ తదితరులు పాల్గన్నారు.

## ఎమ్మెల్యేకు వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేత

**టీ మీడియా, నవంబర్ 24,వనపర్తి బ్యూరో:**



ఇటీవల తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకునీ వచ్చిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాల్మీకి సంఘం కన్వీనర్. కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు ఆదివారం ఉదయం తిరుమల హిల్స్ ఎమ్మెల్యే నివాసంలో తిరుమల వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఆ దేవ దేవుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నామని అన్నారు.ఎమ్మెల్యేకు వెంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని అందజేసిన అనంతరం మీ హాయంలో వనపర్తి పట్టణం, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని మొక్కుకున్నట్లు మండ్ల దేవన్ననాయుడు తెలిపారు . ఈ సందర్భంగా ఒకటో వార్డు రాయిగడ్డ లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వార్డులో కల్వర్టుల మీద మ్యానువల్స్, పురాతన కాలం నుండి ఉన్న రెండు ఇనుప కరెంటు స్తంభాలను మార్చాలని, సిసి రోడ్స్ గూర్చి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. సానుకూలంగా స్పందించిన మేఘారెడ్డి త్వరలోనే పనుల్లో మంజూరు చేయించి ప్రారంభిద్దామని అన్నారని దేవన్న నాయుడు తెలిపారు.

## సింగరేణిగ్రామ సమస్యలపై ఎంపీకి కాంగ్రెస్ నాయకుల వినతి

• సమస్యల పరిష్కారం పై చర్చించిన -ఇమ్మడి

**టీ మీడియా, నవంబర్ 24,కారేపల్లి :**



కారేపల్లి మండల సమస్యలపై కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి కి విన్నవించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎంపీ ని ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కలిసి మండల సమస్యలపై చర్చించారు. ప్రధానంగా సింగరేణి నుండి సీఎస్ఆర్ నిధులు, కారేపల్లి రైల్వే స్టేషన్‌లో రైళ్ళ నిలుపుదల విషయాలను నాయకులు ఎంపీ దృష్టికి తీసుకవచ్చారు. సింగరేణి కాలరీస్ పుట్టినిల్లు అయినా మండలకేంద్రం సింగరేణి(కారేపల్లి) అభివృద్ధికి గతంలో దత్తత తీసుకుంటామని కాలరీస్ అధికారులు హామీ ఇచ్చారని అది కార్యరూపం దాల్చలేదని ఎంపీ కి వివరించారు. సింగరేణి గ్రామపంచాయతీ అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు రప్పించాలని కోరారు. దీనికి స్పంధించిన ఎంపి రఘురాంరెడ్డి వెంటనే సింగరేణి కాలరీస్ సీఎండీ బలరాం నాయక్‌తో ఫోన్ మాట్లాడారు. కారేపల్లి రైల్వే స్టేషన్‌లో రైళ్లు నిలుపుదల డోర్నకల్ %-% భద్రాచలం రోడ్(కొత్తగూడెం)మధ్య గతంలో నడిచిన రైళ్ల పునరుద్దరణ విషయమై దక్షిణ మధ్య రైల్వే జీఎంకు లేఖ రాస్తానని, రైల్వే అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. కారేపల్లి సమస్యలపై స్పందించిన ఎంపీకి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, తొగరు శ్రీను తదితరులు ఉన్నారు.



## కురుమూర్తిని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణ

**టి మీడియా ,నవంబర్ 22, చిన్న చింతకుంట :**
దేవరకద్ర నియోజక వర్గం చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ సమీపములో కాంచన గుహలో వెలసిన కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. ఎంపీ గా గెలిచిన తరువాత స్వామిని కాలినడక మెట్లు ఎక్కి దర్శించుకొని మొక్కు తీర్చు కున్నారు. ఛైర్మెన్ గోవర్ధన్ రెడ్డి ఎంపీ తో మాట్లాడుతూ మీ ద్వారా కురుమూర్తి దేవస్థానానికి కేంద్రం యొక్క ప్రసాద్ స్కీం , కల్యాణమండపం కావాలని కోరారు. కురుమూర్తి స్వామి వారి దయతో గెలిచానని, నరేంద్ర మోడీ సారధ్యంలో వికసిత్ భారత్ సాఫల్యం చెందిందని, నాయకులందరూ మాయమాటలు చెప్పిన మరాతా ప్రజలు వినలేదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు కొండా ప్రశాంత్ రెడ్డి, నారాయణరెడ్డి, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి,అశ్విన్ కుమార్, సమద్,దశరథ్ బోరెల్లి రాము, అన్ని మండలాల బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్తీక వనభోజనంలో మాజీ మంత్రి

**టీ మీడియా, నవంబర్ 24,వనపర్తి బ్యూరో :**
కార్తీకమాసం చివరి వారాన్ని పురస్కరించుకొని 29వ వార్డ్ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి ఆధ్వర్యములో కార్తీక వనభోజనం కార్యక్రమము పార్కులో జరిగింది.ఈ కార్యక్రమములో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొని పూజలు నిర్వహించి బోజనాలు చేశారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కాలనీ వాసులంతా కలసి ఆప్యాయంగా వనభోజనం చేయడం సంతోషదాయకం అని అన్నారు. అదే విధంగా కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట నాయకులు వేణు గోపాల్, డేగ మహేశ్వర్ రెడ్డి, సయ్యద్ జమీల్, చిట్యాల రాము, ముద్ద సిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన చిట్టిరాజుల యాదగిరి

**టీ మీడీయా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం ఎదుట్ల గ్రామానికి చెందిన చిట్టిరాజుల యాదగిరి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. రాజనీతి శాస్త్ర విభాగంలో తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి కార్యాచరణ కమిటీల పాత్ర హైదరాబాద్ జిల్లాలో అధ్యయనం పై ప్రొఫెసర్ నాయుడు అశోక్ పర్యవేక్షణాలో పరిశోధనను పూర్తి చేశారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూన్నారు. తనను ప్రోత్సహించి సహకారం అందించిన తల్లిదండ్రులకు అన్నయ్యలకు కృతజ్ఞతలు తెలియ జేశారు. తమ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఉన్నత చదువులు చదివి పరిశోధన పూర్తి చేయడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని మిత్రులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టు మిత్రులు అభినందనలు తెలియ జేశారు.

## ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న చిన్నారెడ్డి

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**



ఈనెల 30వ తేదీన మహబూబ్నగర్ జిల్లాకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి , శ్రీ తూడి మెఘా రెడ్డి, జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు.

## బోరుకు మరమ్మతులు చేయించిన మాజీ మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని బండార్ నగర్ 24వ వార్డులో గత 20 రోజుల నుంచి బోర్ నీరు కరువైంది. ఇది తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్, మున్సిపల్. మాజీ. చైర్మన్. గట్టు యాదవ్ దగ్గర ఉండి రిపేరు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్. వజ్రాల రమేష్, తోట బాలరాజ్, రాజశేఖర్, వెంకటేష్ టైలర్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**
రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి జన్మదిన వేడుక కార్యక్రమంలో పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేందర్ ప్రసాద్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.



## నివాళులు అర్పించి వారి కుటుంభానికి ధైర్యం

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**



ప్రముఖ వ్యాపారవేత్త రెడ్ క్రాస్ మెంబర్ ప్రజా సేవకుడు గోనూరు యాదగిరి దశదిన కార్యక్రమంలో పాల్గొని అయన చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించిన తాడిపర్తి మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులూ జోగు శాంతన్న . జిల్లా ఎస్సీఎస్టి విజిలెన్స్ నెంబర్ గంధం నాగరాజు , మాజీ కౌన్సిలర్ పాత బజార్ శ్రీనివాసులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త గోనూరు రమేష్ , బీజేపీ జిల్లా నాయకులు సబిరెడ్డి మధురెడ్డి నివాళులు అర్పించి వారి కుటుంభానికి ధైర్యం చెప్పినారు.

# అభిరుచి గల రంగాలను ఎంచుకోవాలి

• జిల్లా జడ్జి...వసంత పాటిల్..
• కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**టీ మీడీయా, నవంబర్ 24, కొత్తగూడెం**



విద్యార్థినీ విద్యార్థులు ఒక లక్ష్యంతో జీవితంలో స్థిరపడేందుకు కృషి చేయాలని, మొదటినుంచి అభిరుచి గల రంగాలను ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగాలని జిల్లా జడ్జి వసంత పాటిల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహ విద్యార్థిని,విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాల ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని ప్రత్యేక ప్రణాళికలతో చదువులో రాణించాలని చెప్పారు. అదే విధంగా ఈ రోజుల్లో క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైనవి అని క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసమే కాకుండా సమాజంలో ప్రత్యేక గుర్తింపు కోసం దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు అందరూ రోజు తప్పకుండా వార్తాపత్రికలను చదివి మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ప్రజాసేవ చేయాలంటే ఐఏఎస్ మంచి మార్గమని ఆ దిశగా విద్యార్థులు అందరూ కష్టపడి చదవాలన్నారు. ఉన్నత ఆశయంతో చదివి తమ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. ఆటల విషయంలో ఒక రోజుతో ఆగకుండా ప్రతిరోజు సాధన చేసి శారీరిక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ఎగురుతున్న బెలూన్ గమనిస్తూ విద్యార్థులు అందరూ దానిలాగా తమ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని అన్నారు. వసతి గృహాలలో విద్యార్థులందరికీ వారికి కావలసిన ఆట వస్తువులను సమకూరుస్తానని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులు షఉటింగ్.ఆర్చరీలలో ఆసక్తి ఉంటే ఆ దిశగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, వివిధ వసతి గృహాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**




తన కళ్లెదుట జరిగిన రోడ్డు ప్రమాదానికి చెల్లించి పోయిన వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి తనమానవత్వాన్ని చాటుకున్నారు. వాహన శ్రేణిని పక్కకు నిలిపి బాధితుడిని పరామర్శించి వివరాలుతెలుసుకున్నారు. కర్నూలు జిల్లాపర్లగ్రామానికి చెందినసుంకన్న కొత్తకోటలో ఉంటూరగులు వ్యాపారంచేస్తున్నాడు. ఆదివారం వ్యాపార నిమిత్తం గోపాల్పేట మండలానికి వెళ్లి వస్తున్న క్రమంలో అదుపుతప్పి కింద పడడంతో తన కుడికాలుకు తీవ్ర గాయమైంది.రక్తస్రావంలో ఉన్న పెద్దాయనను చూసి చెల్లించి పోయిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా ఆస్పత్రికి సమాచారం అందించి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.ప్రమాదాన్ని చూసి చెలించి పోయిన ఎమ్మెల్యే దాతృత్వం పట్ల చూపరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## టిఆర్ఎస్ పార్టీకి ధర్నా చేసే నైతిక హక్కు లేదు

• బి.మహేందర్ నాయుడు బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడు

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**



ప్రజల విశ్వాసం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీకి ధర్నాలు చేసే నైతిక హక్కు లేదని బి,మహేందర్ నాయుడు విమర్శించారు. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు లేని ప్రేమ గిరిజనులపై ఇప్పుడు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. లగచర్ల మంటను మానుకోటకు విస్తరించాలన్న మీ దురాలోచన ప్రయత్నాన్ని చైతన్యవంతులైన మహబూబాబాద్ ప్రజలు తిప్పి కొట్టాలన్నారు.10 సంవత్సరాల మీ పాలనలో ప్రశ్నించిన వారిని బెదిరించి జైల్లో పెట్టిన మీరు ధర్నాలు,రాస్తారోకో లు అంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన మీరు కోర్టు అనుమతితో ఎన్ని ధర్నాలు చేసిన దండగే అని పేర్కొన్నారు.

## రాఘవరావు కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ

**టీ మీడియా, నవంబర్ 24,ఖమ్మం :**



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) కొమరగిరి రాఘవరావు తండ్రి కొమరగిరి రంగారావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

## ఊకే అబ్బయ్య మృతికి ఎంపీ వద్దిరాజు సంతాపం

**టీ మీడియా, నవంబర్ 24,ఖమ్మం:**
ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి పట్ల బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సంతాపం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బూర్గంపహాడ్, ఇల్లెందు నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించిన అబ్బయ్య అతి పిన్న వయసులోనే అసెంబ్లీలో అడుగుపెట్టిన ఘనత సొంతం చేసుకున్నారని ఆయన కొనియాడారు. శాసనసభలో గిరిజన, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన అబ్బయ్య మరణం ఆ వర్గాల ప్రజలకు తీరని లోటని అన్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారి సమస్యల పరిష్కారానికి ఆయన ఎనలేని కృషి చేశారని సంతాప ప్రకటనలో పేర్కొన్నారు. అబ్బయ్య కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## మానుకోటలో మహాధర్నాకు తరలిరావాలి - బీఆర్ఎస్

**టీ మీడియా, నవంబర్ 24,కారేపల్లి :**



పేద గిరిజన, దళిత రైతులపై దమనకాండను నిరసిస్తూ ఈనెల 25న మానుకోట(మహబూబాబాద్)లో మహాధర్నా జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు దిశ కమిటీ మాజీ సభ్యులు లాకావత్ లక్ష్మన్ కోరారు. ఆదివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాపాలన, ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఉపన్యాసాలు ఇస్తున్నారని అచరణలో నిరంకుశంగా వ్యవహరిస్తున్నారన్నారు. రైతు సమస్యలపై ధర్నాకు కోర్టు జోక్యం చేసుకునేంత వరకు అనుమతి ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పాలనకు అన్ని వర్గాల ప్రజలలో అగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. రైతులకు రైతు భరోసా, రుణా మాఫీ చేయలేని సీఎం రేవంత్ రెడ్డి పేదల భూములను లాక్కోవటానికి వేస్తున్న ఎత్తులతు తిప్పికొట్టాలన్నారు. మానుకోట మహాధర్నకు తరలిరావాలని కోరారు.

# అధికారులకూ ముడుపులు?




- అదానీ వ్యవహారంలో ఐఎఎస్‌ల్లో చర్చ
- సర్కారు చర్యలపై ఆసక్తి

**టీ మీడియా, నవంబర్ 24,అమరావతి ప్రత్యేక ప్రతినిధి :**
దేశ వ్యాప్తంగా కలకలం రేపుతున్న అదానీ కుంభకోణంలో రాష్ట్రంలో ఉన్నతాధికారులకు కూడా ముడుపులు ముట్టాయా? ఈ విషయం ఐఎఎస్ వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి)తో ఒప్పందం సమయంలో కీలకంగా వ్యవహరించిన ఒకరిద్దరు సీనియర్ అధికారులతో పాటు, ఆ తరువాత ఆ ఒప్పందాన్ని ముందుకు తీసుకుపోవడంలో కీలకంగా వ్యవహరించిన కొందరు ఉన్నతాధికారుల పేర్లు కూడా ముడుపుల అంశం లో వినపడుతున్నాయి. ఇప్పటికే ఈ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి నేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రమేయంపై అనుమానాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. సిఎం కార్యాలయంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఒక సలహాదారుని జోక్యం పై కూడా ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఇంధనశాఖ మంత్రిగా వ్యవహరించి బాలినేని శ్రీనివాసరెడ్డి సెకి ఒప్పందంతో తనకేమి ప్రమేయం లేదని, ఎక్కడా సంతకాలు కూడా చేయలేదని చెప్పినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. విద్యుత్ శాఖను చూస్తున్న ఉన్నతాధికారి ఒకరు అర్ధరాత్రిపూట ఫోన్‌చేసి. సంతకం పెట్టాలని తనను అడిగారని దానికి తాను తిరస్కరించానని ఆయన చెప్పారు. అయితే, ఈ ఒప్పందం జరిగిన తరువాత ఆ అధికారి కేంద్ర సర్వీసుకి వెళ్లిపోయారు. దీంతో ఆ ఒప్పందాన్ని ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను ఒక సీనియర్ అధికారికి అప్పగించారు. దీంతో ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల పాత్ర ఏ స్థాయిలో ఉంది, ఎంత మందికి ప్రమేయం ఉంటుందన్నది ఆసక్తి కరంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై విచారణకు ఆదేశిస్తే డొంక కదిలే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, చంద్రబాబునాయుడి నేతృత్వంలోని టిడిపి కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండటంపై కూడా ఉన్నతాధికారుల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

**స్పందించని రాష్ట్ర ప్రభుత్వం**

సీనియర్ అధికారులు చెబుతున్న సమాచారం ఇప్పటికే అమెరికా కోర్టు అభియోగం మోపిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశలో చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. అవినీతి, మోసం చేయడం తదితర అంశాలమీద కేసులు నమోదు చేయడంతో పాటు, విచారణకు ఆదేశించడానికి అవకాశం ఉందని చెబుతున్నారు. నేరుగా ఈ చర్యలు తీసుకోవడం ఇబ్బందని భావిస్తే నిజాలు నిగ్గు తేల్చేందుకు విచారణ కమిటీని ఏర్పాటు చేయవచ్చని చెబుతున్నారు. వీటన్నింటికన్నా ముందు అవినీతి మరక అంటిన ఒప్పందాన్ని రద్దు చేయాలని అంటున్నారు. ఈ తరహా చర్య ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా ఉంటుందని చెబుతున్నారు. అయితే, ఒప్పందం రద్దు చేయడం నేరుగా అదానితో పాటు కేంద్ర ప్రభుత్వంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎన్‌డిఎ కూటమిలో టిడిపి కూడా భాగస్వామిగా ఉండటం, రాష్ట్ర ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామిగా ఉండటంతో అటువంటి చర్యలకు సిద్దపడకపోవచ్చని భావిస్తున్నారు. దీంతో రాజకీయ చర్యలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. అయితే, అమెరికా కోర్టు తీవ్రమైన చర్యలకు దిగితే దీనికి భిన్నమైన పరిస్థితులు ఉంటాయి. అదే జరిగితే, అప్పటి అధికారంలో ఉన్న రాజకీయ నాయకత్వంతో పాటు, ఒకరిద్దరు అధికారులూ కఠినమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని అంటున్నారు. అక్రమాలు, నియమాల ఉల్లంఘన జరుగుతోందని తెలిసి కూడా నోరుమెదపని అధికారులపైనా చర్యలుండే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రతిపక్షంలో ఉండగా ఈ ఒప్పందాన్ని తీవ్రంగా విమర్శించిన టిడిపి అధికారంలోకి రాగానే నోరుమెదపకపోవడం గమనార్హం. పైగా ఈ ఏడాది సెప్టెంబర్ 19వ తేదిన అదానీ పోర్ట్స్, సెజ్‌ల ఎండి కరాన్ అదానీ రాష్ట్రప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన విషయం తెలిసిందే.

**జనవరి నుండి అమలులోకి ఒప్పందం**

సెకీతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి విద్యుత్ సరఫరా కావాల్సి ఉంది. రాజస్థాన్, గుజరాత్‌లో ఉత్పత్తి అవుతున్న అదానీ విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానించే ప్రక్రియ పూర్తికాలేదు. దీంతో ఈ నెల రావాల్సిన విద్యుత్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి అందిస్తా మని సెకీ డిస్కంలకు తెలిపింది.తొలిదశలో 3వేల మెగావాట్లు రావాల్సిఉండగా వెయ్యి మెగావాట్లే అందిస్తామని చెప్పింది. 2026లో 3వేలు, 2027లో 3వేల మెగావాట్ల చొప్పున సెకి విద్యుత్‌ను అందించాల్సిఉంది. ఈ అవినీతి ఒప్పందాన్ని రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్ వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరం.



## కరాటే సంఘం సభ్యుల ఏకగ్రీవం

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలోని రెయిన్బో స్కూల్లో నిర్వహించిన వనపర్తి జిల్లా కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నుంచి అబ్జర్వర్గా శంకర్ నాయక్ ని పంపించడం జరిగింది వారి ఆధ్వర్యంలో ఈ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. వీరిలో మన కొత్తకోటకు చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే డు ఇండియా కి చెందిన మాస్టర్స్ ని అనుకోవడం జరిగింది. వీరిలో ఉపాధ్యక్షులుగా జి పరమేష్ (కనిమెట్ట) వడ్డే శివరాజ్ (మదనాపూర్),జఫర్ సోదిక్, జి హరీష్ యాదవ్ ,ఆర్గనైజర్ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ ఎండి కైసర్, జే సుమ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంతటి గొప్పటి అవకాశం రావడానికి మాకు సహకరించి మమ్మల్ని ఈ స్థాయిలో నిలిచిన మమ్మల్ని స్థాయికి తీసుకొచ్చి జిల్లాలో గౌరవాన్ని ఇచ్చి నా మా గురువు అబ్దుల్ నబీ కి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు.

## కురుమూర్తిని సందర్శించిన శివానంద స్వామి

**టీ మీడియా ,నవంబర్ 23 ,చిన్నచింతకుంట:**



దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా విహెచ్పి , బజరంగ్ దళ్ నేతలు శివానంద స్వామి శ్రీ కురుమూర్తి స్వామి ని దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఆలయం పర్యటించి లడ్డు కల్తీ, కరెంట్ ఛార్జ్ మరియు టెంకాయ ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని,అలాగే భక్తులకు సరైన వసతులు లేవని దేవస్థానం మధనేశ్వర రెడ్డి తో, చైర్మెన్ గోవర్ధన్ రెడ్డి తో విహెచ్పి , బజరంగ్ దళ్ నేతలు శివానంద స్వామి మాట్లాడి దేవస్థానం దగ్గర జరిగే దోపిడీలను, అరికట్టాలని అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూడాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాంత గోరక్ష ప్రముఖ్ సురేష్ ,పాలమూరు జిల్లా ప్రముఖ్ ముష వంశీ , చిన్న చింతకుంట బజరంగ్ దళ్ సంయోజఖ్ సందీప్ నాయుడు, శ్రావణ్ గౌడ్, సంపత్, శివకేశవ్, నరేశ్, శ్రీను, జయంత్ బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## సీఎం సహాయ నిధి పేదలకు కొండంత భరోసా

- చెక్కులను అందజేసినడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి
- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,ఏఐసీసీ కార్యదర్శి

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**
పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఉమ్మడి మండలలకు సంబంధించిన 27 మంది వివిధ శాస్త్ర చికిత్సలు చేసుకున్న బాధితులకు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు పెబ్బేరు పట్టణ మండలం సంబంధించిన 322500 లక్షల రూపాయలను శ్రీరంగాపూర్ మండలం సంబంధించి 343400 రూపాయల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందించడం జరిగింది. సీఎం సహాయనిధి చెక్కును అందుకున్న లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి జిల్లెల చిన్నారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి,రామాపురం సహదేవుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుల ఎల్లాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వన సమారాధనలో రామలింగాలపల్లి

- ఆట పాటలతో సందడి

**టీ మీడియా, నవంబర్ 24,కారేపల్లి :**



కారేపల్లి మండలంలోని రామలింగాపురం(కారేపల్లి క్రాస్ రోడ్) గ్రామస్తులు ఆదివారం వన బోజనాలకు వెళ్ళారు. ఊరంత కులమతాలకు అతీతంగా గ్రామ సమీపంలోని మామిడితోటలో వన భోజనాల కార్యక్రమాన్ని జరిపారు. గ్రామస్తులు ఆటల పాటలతో సందడి చేశారు. మహిళలకు గ్రామీణ క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. చెంచాలో నిమ్మకాయ, కూర్చిలాట లలో చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామస్తులు పాల్గొని సందడి చేశారు. విజేతలకు సీనియర్ జర్నలిస్టులు ఏపూరి లక్ష్మినారాయణ, అనంతారపు వెంకటాచారి, పగడాల నాగేశ్వరరావులు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామంలో అంగన్‌వాడీగా పని చేసి పదవీ విరమణ పొందిన మెట్టల రాములమ్మను గ్రామస్తులు సన్మానించారు. ఇటీవల గ్రామంలో మృతి చెందిన మహిళ చింత లక్ష్మికి మౌనం పాటించారు.

## సంఘటితంగా ముందుకు సాగాలి : ఆర్జేసి కృష్ణ

**టీ మీడియా, నవంబర్ 24,ఖమ్మం :**



మున్నూరు కాపులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితం గా ముందుకు సాగాలని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ సూచించారు.ఆదివారం మధిర మున్నూరు కాపు కులస్థుల వన సమారాధన కార్యక్రమం లో మాజీ ఎం.ఎల్.ఏ.సామినేని ఉదయభాను,కృష్ణ అతిదులు గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సామాజికంగా ఎదిగేందుకు రాజకీయంగా రాణించాలని సూచించారు.దీనికోసం రానున్న పంచాయతీ ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థుల ను గెలిపించు కోవాలని పేర్కొన్నారు.సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు.కులబాంధవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. అనంతరం కృష్ణ ను ఘనం గా సన్మానించారు.

## కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధం

**-గవర్నర్ సంతోష్ గంగ్వార్‌తో ఆయన భేటీ**



**టీ మీడియా, నవంబర్ 24,జార్ఖండ్ :** ఈనెల 28వ తేదీన కొత్త సర్కార్ కొలువుతీరబోతోంది. జేఎంఎం నేత హేమంత్ సోరెన్ నాలుగోసారి సీఎం పగ్గాలు చేపట్టబోతున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ సంతోష్ గంగ్వార్‌తో ఆయన భేటీ అయ్యారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని సోరెన్ గవర్నర్‌ను కోరారు. తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 56 సీట్లలో గెలుపొంది ఇండియా కూటమి ఘనవిజయం సాధించింది. హేమంత్‌సోరెన్‌తో పాటు మిత్రపక్షాల నేతలు కూడా గవర్నర్‌తో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీ నేతలతో భేటీ అయ్యారు హేమంత్ సోరెన్.. తన మంత్రివర్గంలో కాంగ్రెస్‌తో పాటు ఆర్జేడీ ఎమ్మెల్యేలకు చోటు కల్పించబోతున్నారు సోరెన్. జార్ఖండ్‌లో కాంగ్రెస్ పరిశీలకులుగా ఉన్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గులాం అహ్మద్ మీర్ , తారిఖ్ అన్వర్‌తో హేమంత్ సోరెన్ చర్చలు జరిపారు.గవర్నర్‌ను కలిసి తాను రాజీనామా లేఖ ఇచ్చినట్టు చెప్పారు హేమంత్ సోరెన్. ఈనెల 28వ తేదీన కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేస్తుందని వెల్లడించారు.కూటమి తరపున ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరామని.. ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమయ్యిందని హేమంత్ సోరెన్ తెలిపారు. అందులో భాగంగా గవర్నర్‌ను కలిసి రాజీనామా లేఖ ఇచ్చానని తెలిపారు.కాగా.. కాంగ్రెస్ పార్టీ నాలుగు మంత్రి పదవులు కావాలని కోరుతోంది. జార్ఖండ్‌లో ఇండియా కూటమి ఎమ్మెల్యేల శాసనసభా పక్ష నేతగా హేమంత్ సోరెన్‌ను ఎన్నుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జేవీవీ 34 సీట్లలో విజయం సాధించింది. కాంగ్రెస్ 16 స్థానాల్లో, ఆర్జేడీ 4 , సీపీఐ ఎంఎల్ రెండు స్థానాల్లో గెలిచాయి.జార్ఖండ్‌లో వరుసగా రెండు సార్లు ఏ పార్టీ కూడా విజయం సాధించలేదు. కాని 24 ఏళ్ల ఆ రికార్డును బద్దలుకొట్టి హేమంత్ సోరెన్ వరుసగా రెండోసారి సీఎ పగ్గాలు చేపట్టబోతున్నారు.

## బీసీ బాలికల సంక్షేమ హాస్టల్‌లో మంత్రి సవిత ఆకస్మిక తనిఖీ

**టీ మీడియా, నవంబర్ 24,ఎమ్మిగనూరు:**



పట్టణంలోని బాలికల బీసీ సంక్షేమ హాస్టల్‌లో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జౌళి శాఖ మంత్రి సవిత ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో గదులు, వంటగది, టాయిలెట్స్ ను తనిఖీ చేశారు. వంట గదిలో విద్యార్థుల కోసం తయారు చేసిన ఆహారాన్ని మంత్రి రుచి చూశారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ%ౌ% వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సదరు వసతి గృహంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నందువలన గదులు సరిపోవటం లేదని, శాశ్వత ప్రభుత్వ గృహం కావాలని విద్యార్థులు మంత్రికి విజ్ఞప్తి చేశారుమంత్రి స్పందిస్తూ.. బిసి సంక్షేమ వసతి గృహాల కొరకు ఎంపీ నిధుల ద్వారా రూ.కోటి మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న వసతి గృహాల్లో మరమ్మత్తుల కొరకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మరి ముఖ్యంగా శాశ్వత భవనాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అక్కడి విద్యార్థినిలకు సూచించారు.కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జయ నాగేశ్వర రెడ్డి, కర్నూలు జిల్లా బి. సి సంక్షేమ అధికారి వెంకట లక్ష్మి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పాల్గొన్నారు.

## ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటాం

**- రెడ్డి సంఘం వన సమారాధనలో మంత్రి పొంగులేటి,**

**-ఎంపీ రఘురాం రెడ్డి**



**టీ మీడియా,నవంబర్ 24,మధిర:**ప్రజలందరికీ ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటామని.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. మధిర తునికపాడు వద్ద మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన రెడ్డి సంఘం వారి వనభోజనాలకు వీరు హాజరై.. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి వన సమారాధనలతో అందరిలో ఐక్యత పెరుగుతుందని, ఆరోగ్యకర వాతావరణ%శీ% నెలకొంటుందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా.. కాంగ్రెస్ పాలన సాగుతోందని.. అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు.




**డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి..**

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మధిర లోని కాంగ్రెస్ జిల్లా నేత డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి వెళ్లారు. అక్కడ తేనీటి విందు స్వీకరించి.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలోమంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, రెడ్డి సంఘం బాధ్యులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శీలం వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, నాయకులు అనంతరెడ్డి, ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అర్బన్ పార్క్ రోడ్డు పూర్తి చేయాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- పనులకు శంకుస్థాపన

**టీ మీడియా,నవంబర్ 24,ఖమ్మం:**
ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ 15 డివిజన్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెలుగుమట్ల అర్బన్ పార్కు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వెలుగుమట్ల అర్బన్ పార్కుకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం నాణ్యతతో ఉగాది నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో వెలుగుమట్ల అర్బన్ పార్కు కు వచ్చి కొంత సమయం ప్రశాంతంగా గడిపే విధంగా దీనిని అభివృద్ధి చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ స్థలం ఎక్కడి వరకు ఉందో సర్వే చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ఖమ్మం నగర సమీప స్థలంలో మనకు అద్భుతమైన వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఉండటం మన అదృష్టమని, ఖాళీ స్థలంలో అర్బన్ పార్క్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని మంత్రి ఆదేశించారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించి వారి నుంచి ఫీజులు వసూలు చేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చాలని మంత్రి తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. హోర్డింగులు ద్వారా మరింత ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 15వ డివిజన్ కార్పొరేటర్ కరుణ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కేజీల తరుగు ఇవ్వాలన్న మిల్లర్

**- పెట్రోల్ పోసుకొని దంపతుల ఆత్మహత్య యత్నం**

**టీ మీడియా, నవంబర్ 24,తుంగతుర్తి :**క్వింటాకు ఎనిమిది కేజీల తరుగు ఇస్తేనే ధాన్యం కొనుగోలు చేస్తానని మిల్లర్ చెప్పడం తో మనస్తాపానికి గురై ఆత్మహత్య యత్నం చేసారు. వివరాలలోకి వెళితే సూర్యాపేట - తుంగతుర్తి మండలం అన్నారంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో చౌళ్లతండాకు చెందిన గిరిజన రైతు గుగులోతు కీమా 425 బస్తాల ధాన్యాన్ని విక్రయించాడు. కాంటా అయిన తర్వాత ధాన్యాన్ని మిల్లు యాజమాని పరిశీలించి నాణ్యత లేదని.. క్వింటాకు ఎనిమిది కేజీల తరుగుకు ఒప్పుకుంటేనే ధాన్యం దిగుమతి చేసుకుంటామని మిల్లు యాజమాని చెప్పాడు.ఒక కేజీ తరుగుకు ఒప్పుకుంటానని రైతు చెప్పడంతో.. రైస్ మిల్లు యజమాని ధాన్యాన్ని తిప్పిపంపాడు. దీంతో తీవ్ర మనస్తా పానికి గురైన రైతు గుగులోతు కీమా దంపతులు తమపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే అక్కడ ఉన్నవారు అడ్డుకుని వారిని కాపాడారు.

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవి ఫడ్నవీస్‌కే..?

**టీ మీడియా,నవంబర్ 24, ఢిల్లీ :**



మహారాష్ట్రలో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడంతో ముఖ్యమంత్రి ఎవరు అన్న ప్రశ్న తలెత్తుతోంది. అయితే బీజేపీకి సొంతంగా మెజార్టీ రాలేదు కానీ ఆ పార్టీకి 127 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. 144 మంది ఉంటే ఎవరిపై ఆధారపడాల్సిన పని ఉండదు. కానీ పదిహేడు మంది తగ్గారు. కానీ మిత్రపక్షాలకు మరో వంద సీట్లు ఎక్కువగా వచ్చాయి. అయితే సీఎం పదవిపై ప్రస్తుత సీఎం శిందేతో పాటు శరద్ పవార్ ను భ్రష్టుపట్టించేసిన ఆయన మేనల్లుడు అజిత్ పవార్ కూడా ఆశలు పెట్టుకున్నారు.

గతంలో శివసేనను శిందే చీల్చినప్పుడు తమకు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఏక్ నాథ్ షిండేకే సీఎం పదవి ఇచ్చారు. ముఖ్యమంత్రిగా చేసిన ఫడ్నవీస్‌కు డిప్యూటీ సీఎం పోస్టు ఇచ్చారు. అతి తనకు గౌరవం తక్కువ అని ఫడ్నవీస్ అనుకోలేదు. హైకమాండ్ చెప్పినట్లుగా చేశారు. తర్వాత అజిత్ పవార్ వచ్చి కలిశారు. ఆయనకూ ఉపముఖ్యమంత్రి పదవి వచ్చింది.

ఇప్పుడు వారు కూడా బలమైన స్థానాలు పొందినా బీజేపీ ఈ సారి ముఖ్యమంత్రి పదవి వదులుకునే అవకాశాలు కనిపించడం లేదు. ఇతర పార్టీల కన్నా కనీసం 70 ఎమ్మెల్యే సీట్లు ఎక్కువగా ఉన్నందున వారే సీఎం సీటును బీజేపీకి ఆఫర్ చేస్తే మంచిదని సలహా ఇస్తున్నారు. వారికి ఇప్పుడు బీజేపీని ఎదిరించే శక్తి లేదు. ఎదిరిస్తే ఏం జరుగుతుందే శిండేకు..పవార్‌కు తెలుసు. అందుకే ఫడ్నవీస్‌కు సీఎంపోస్టు ఇచ్చి తామిద్దరం చెరో డిప్యూటీ సీఎం పోస్టు తీసుకోవడానికి వారు ఫిక్సయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.